





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 29 జూలై 2025


## సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులు

# వేగంగా పూర్తి చేయాలి

## : పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్

- ✦ కేజీబీవీ విద్యార్థులకు ఎంఎస్ వర్డ్ , ఎక్సెల్ నేర్పాలి.
- ✦ హత్నూర కేజీబీవీ పాఠశాలలో కలెక్టర్ రాత్రి నిద్ర
- ✦ విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేసిన కలెక్టర్.
- ✦ హత్నూర ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తాసిల్దార్ లతో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష.
- ✦ రెవెన్యూ అధికారులు వచ్చిన దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేయాలి.
- ✦ పెన్షన్ దారులకు బయోమెట్రిక్ విధానం పై కలెక్టర్ ఆరా!.



మిగతా 8లో

## అక్రమ ప్రహరీ గోడపై గ్రామస్తుల ఘోష

## : "గోడను వెంటనే తొలగించండి!"

# ఈదులనాగులపల్లిలో హైటెన్షన్

### : ఆర్డిఓ, ఎమ్మార్వో, మున్సిపల్ అధికారుల మౌనం పట్ల తీవ్ర ఆగ్రహం – హైకోర్టు నోటీసులతో కలకలం





మిగతా 8లో

# ప్రభుత్వం నిద్రపోతుందా...?

- ◆ చనిపోయిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్కడ
- ◆ హామీలు గాలికి కార్మికుల ప్రాణాలు బూడిద
- ◆ సిగాచి ఘటనపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం.



మిగతా 2లో

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక... గ్రీవెన్స్

### ✦ 120 దరఖాస్తులు స్వీకరణ

### : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 5లో

# ప్రభుత్వం నిద్రపోతుందా..?

**- చనిపోయిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్కడ**
**- హామీలు గాలికి కార్మికుల ప్రాణాలు బూడిద**
**- సిగాచి ఘటనపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం.**





సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:సిగాచి ఫార్మా పేలుడు కేసు మరో మలుపు తిరిగింది. ఘటన జరిగి నెలవస్తున్నా... మృతుల శవాలే లభించని దుస్థితిని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగంగా ఎత్తిచూపారు. ప్రభుత్వం అసంఘటితంగా, అమానవీయంగా వ్యవహరిస్తోందని విరుచుకుపడ్డారు.

**"మృతదేహాలు లేవు, బూడిదే ఉంది!"**

ఘటనలో మృతి చెందినవారిలో ఎనిమిది మంది శవాలు ఇప్పటికీ 'మిస్సింగ్'గా పేర్కొనడం దారుణమని హరీశ్ ఆరోపించారు. "కుటుంబ సభ్యులు బూడిద తీసుకెళ్లి గోదావరిలో కలిపారు. శవాలే ఇవ్వకుండా, చనిపోయిన వారి గౌరవాన్ని ఖర్జూరంలా తుంచారు," అని మండిపడ్డారు.

**ఎక్స్‌గ్రేషియా మాటలే... చేతల్లో శూన్యం!**

"సీఎం కోటి రూపాయల పరిహారం ప్రకటించినట్టు చెప్పారు. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. గాయపడ్డవారికి 50వేలు చెల్లించి చేతులు దులుపుకున్నారు. నేటికీ 14 మంది ఆసుపత్రిలో ఉన్నారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమం," అన్నారు.

**"పాత మిషన్ల వల్ల ప్రమాదం జరుగుతుందని కార్మికులు ముందే హెచ్చరించారు"**

**హరీశ్ వ్యాఖ్యల ప్రకారం –** జగన్మోహన్ అనే మృతుడి కుమారుడు ఫిర్యాదులో ఈ విషయం స్పష్టంగా ఉందంటూ, కంపెనీపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడాన్ని ప్రశ్నించారు. "ఎఫ్ఐఆర్ ఉంది, యాజమాన్యం తప్పులో ఉందన్న ఆధారాలు ఉన్నాయి... అయినా కేసే పెట్టలేదు. రేవంత్ ఎందుకు కాపాడుతున్నాడు?" అని ధ్వజమెత్తారు.

**"వలస కార్మికులకు గౌరవం ఉండదా?"**

"కేసీఆర్ కరోనా టైంలో వలస కార్మికులను రైళ్లలో పంపాడు. రేవంత్ రెడ్డి మాత్రం మృతదేహాలను నూనె డబ్బాల్లో పంపించాడంటే... ఎంత దారుణమో మీరే చూడండి," అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.

**"డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వలేదు... ఏ ప్రభుత్వమిదీ?"**

"ఎఫ్ఐఆర్ కాపీ, పంచనామా, డెత్ సర్టిఫికెట్ ఇచ్చినా సరిపోతుంది. అది కూడా ఇవ్వలేని పాలనా వైఫల్యాన్ని ఏమనాలి?" అంటూ చురకలు అంటించారు.

**మూడు రోజుల్లో కోటి ఇచ్చిన ఏపీ – నెలవచ్చినా చేతులెత్తిన తెలంగాణ!**

"ఏపీలో అనకాపల్లిలో జరిగిన ప్రమాదానికి మూడు రోజుల్లో కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. ఇక్కడ మాత్రం బాధితులు ఇంకా ఎదురు చూస్తున్నారు. ఇది బాధ్యతాయుత ప్రభుత్వ లక్షణమా?" అని నిలదీశారు.

**ప్రజల ముందు ఉన్న డిమాండ్స్**

- మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఇవ్వాలి
- తీవ్రంగా గాయపడిన వారికి 50 లక్షలు
- స్వల్పంగా గాయపడిన వారికి 25 లక్షలు
- చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకోవాలి.



**యాజమాన్యంపై క్రిమినల్ కేసుఎప్పుడు...**

"54 మంది చనిపోతే... ఒక్కసారి సమీక్ష కూడా జరపని సీఎం ఉంటారా? బాధ్యతలే లేని ప్రభుత్వాన్ని ఎప్పటికీ వదిలిపెట్టం," అంటూ బీఆర్ఎస్ తరపున పోరాటం ఉధృతం చేస్తామన్నారు హరీశ్ రావు.

# ప్రభుత్వ భూముల్లో కబ్జాల కల్లోలం...

**- ప్రభుత్వ భూముల్లో పెరిగిన అక్రమణలు... - అధికారుల నిర్లక్ష్యమే అక్రమ నిర్మాణాలకు కారణం**





గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల పరిధిలోని అన్నారం 261 సర్వే నంబర్ ల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నవి, అధికారుల నిర్లక్ష్యంతో రెచ్చిపోతున్న కబ్జాదారులు, సుమారుగా 500 గజాల ప్రభుత్వ భూమికి ఏసరు పెట్టిన భూ-కబ్జాదారులు, రాత్రికి రాత్రి బేస్మిట్లు, కట్టి అమాయకులకు అమ్మి, డబ్బులు దండుకుంటున్నా భూ కబ్జా మాఫియా, ఇంత తతంగం జరుగుతున్న , అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు, అని గ్రామస్తులు ముక్కున వేలేసుకుంటున్నారు. గ్రామస్తుల వివరణ కోరగా 261 సర్వే నంబర్ ల్లో 500 గజాల భూమి, కబ్జా చేసి రాత్రికి రాత్రి బేస్మెంట్ నిర్మాణం, చేపట్టి అమాయకులకు అంటగడుతున్నారు. సుమారుగా కోటి విలువ చేసే ప్రభుత్వ భూమికి, స్కెచ్ వేశారు, భూ కబ్జాదారులు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు 261 సర్వే నంబర్ పై నజర్ పెట్టాలి అని వేడుకుంటున్నారు గ్రామస్తులు.

## నూతన ఎస్సై మధుసూదన్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండలం కల్హేర్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్సై మధుసూదన్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించిన కాంగ్రెస్ నాయకులు శేఖలి సుదర్శన్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్ తాజా మాజీ ఎంపీటీసీ కృష్ణ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## వర్షం మాటున పలు పరిశ్రమలు విష వాయువులు విడుదల



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపల్, బొల్లారం మున్సిపల్ పరిధిలోని పారిశ్రామిక వాడలో గత వారం రోజుల నుంచి వర్షం మాటున పలు పరిశ్రమలు పెద్ద ఎత్తున విష వాయువులను ఫ్యాక్టరీ పొగ గొట్టాల ద్వారా వాతావరణం లోకి వాయు కాలుష్యం విడుదల చేస్తున్నారు. పరిశ్రమల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద ఎత్తున విడుదలైన విష వాయువులు సామాన్య ప్రజల ఆరోగ్యాలతో పాటు పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని స్థానిక ప్రజల ముక్కుపూటలు అదిరేలా పలు పరిశ్రమలు విషవాయులు వదులుతున్నారని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమల యదేచ్ఛగా బహిరంగ ప్రదేశాలలో విషవాయువుల విడుదల చేయడంపై అధికారులు తక్షణమే బాధ్యులైన పరిశ్రమల పై తగు విధంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పారిశ్రామిక వాడ ప్రజలు కోరుతున్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ కు సన్మానం



కునూరుపల్లి,మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం,ప్రథమ కార్యవర్గ సమావేశంలో భాగంగా ఉమ్మడి కొండపాక మండల నూతనంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎంపికైన పొద్దుటూరు శ్రీనివాస్ కు సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తణుకు అంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్,మాజీ అధ్యక్షుడు నవీన్ లు శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటోస్ ను అందజేశారు.సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్య రాష్ట్ర జిల్లా మహాసభ కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అలాగే రైతులకు అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన కేంద్ర బృందం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ రామ్ రెడ్డిపేట బాచేపల్లి గ్రామంలో కేంద్ర బృందం శనివారం హాజరై ఎన్ఆర్ఈజీఎస్ పనులను పరిశీలించారు పెన్షన్



డ్వాక్రా గ్రూపులలోనే ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలు హౌసింగ్ స్కీమ్స్



ద్వారా లబ్ధి పొందిన వివరాలు గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని రికార్డులను పరిశీలించారు ఎన్ఆర్ఈజిఎస్ లేబర్ జాబ్ కార్డ్ వెరిఫికేషన్ ఐకెపి స్కీమ్స్ ద్వారా రుణాలు మంజూర వివరాలు మొత్తం 25 మంది లబ్ధిదారులకు కేంద్రం ప్రభుత్వం నుండి అందుతున్న బెనిఫిట్ వారికి జీవనోపాధికి ఉపయోగమవుతుందని అంశాలు అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో అధికారులు సురంజనా రెడ్డి సాదిక్ ఆలీ ఎంపీడీవో సంగ్రామ్ ఎంపీఓ ఏఈ ప్రేమ్ మాజీ ఎంపిటిసి కృష్ణ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సామూహికంగా మహా రుద్రాభిషేకం, బిల్వార్చన పూజ కార్యక్రమం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : శ్రావణమాసం సందర్భంగా సోమవారం నాడు సదాశివపేట పట్టణం హనుమాన్ నగర్ కాలనీలోని వీరాంజనేయ స్వామి మందిరంలో శ్రావణమాసం మొదటి సోమవారం కాబట్టి ఆ దేవాది దేవుడైన మహా శివునికి ప్రీతికరమైన మాసము శ్రావణమాసము ఈ సందర్భంగా శ్రావణమాసం పురస్కరించుకొని శ్రావణమాస ఆరంభ దశ కాబట్టి 108 దంపతులచే సామూహికంగా మహా రుద్రాభిషేకం బిల్వార్చన పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కాలనీవాసులే కాకుండా సదాశివపేట పట్టణం లోని ప్రజలందరూ పూజా కార్యక్రమాలకు భక్తులు అధికంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది.



# బోగస్ పేరుతో అర్హుల పెన్షన్స్ తొలగిస్తే ఉద్యమం చేస్తాం

## ఎన్.పి.ఆర్.డి. హేచ్చరిక



సంగారెడ్డి మేజర్ న్యూస్....బోగస్ పెన్షన్స్ తొలగించాలనే పేరుతో అర్హుల పెన్షన్స్ తొలగించాలని చూస్తే ఉద్యమం చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ పటాన్ చెరు డివిజన్ కమిటీ హేచ్చరిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం అమలు పంపిణి చేస్తున్న చేయూత పెన్షన్స్ లలో బోగస్ పెన్షన్స్ తొలగించాలనే ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కానీ అర్హుత కలిగిన వారి పెన్షన్స్ తొలగించే ప్రమాదం ఉంది.గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా ప్రభుత్వం ప్రచారం చేసిన తరువాతనే పేస్ రికగ్నేషన్ కార్యక్రమన్ని చేపట్టాలి.లబ్ధిదారులందరు పేస్ రికగ్నేషన్ చేస్తే పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం చేయడం వలన గ్రామీణ ప్రాంతంలో ఇంటర్నెట్ సౌకర్యం సరిగాలేనప్పుఫు పేస్ రికాగ్నేషన్ ఆచరణలో సాధ్యం కాదు.ఉపాధి కోసం పట్టణాలకు వలసలు వచ్చిన వారు గ్రామంలో లేకుంటే పెన్షన్ తొలగించే ప్రమాదం ఉంది.రాష్ట్రంలో ప్రస్తుతం 42.67 లక్షల మందికి పెన్షన్స్ వస్తున్నవి.పెన్షన్ కోసం ప్రతి నెల సుమారు 1000 కోట్లు ప్రభుత్వం చెల్లిస్తుంది.పోస్టల్ ద్వారా 22.72 లక్షల మంది, బ్యాంక్ల ద్వారా 19.95 లక్షల మంది పెన్షన్స్ పందుతున్నారు.ఇప్పటికే బ్యాంకు ల ద్వారా పెన్షన్ 3 నెలల పాటు అమౌంట్ డ్రా చేయనటువంటి వాళ్ళ పెన్షన్స్ రద్దు చేస్తున్న ఘటనలు ఉన్నవి. పేస్ రికాగ్నెషన్ నుండి అనారోగ్యం, వలసలు వెళ్లిన వాళ్లకు మిన హాహీంపు ఇవ్వాలి లేదా ప్రత్యేమ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు

## నర్సరీల పరిశీలన



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూర్గుపల్లితో పాటు పెద్దశంకరంపేటలోని నర్సరీలను ఇంఛార్జి ఎంపీడీఓ షాకీర్అలీ సోమవారం పరిశీలించారు. వనమహోత్సవంలో భాగంగా ఆయా గ్రామాలలో నాటే మొక్కలను పరిశీలించి, గుర్తించిన స్థలాల్లో మొక్కలు నాటాలని, ప్రతీ ఇంటికి మొక్కలను పంపిణీ చేయాలని గ్రామకార్యదర్శులకు, ఈజిఎస్ సిబ్బందికి సూచించారు.అనంతరం మొక్కలు నాటేందుకు గుంతలు తీసే పనులను ప రిశీలించారు. కార్యక్రమంలో ఏపిఓ సంతోష్కుమార్. గ్రామకార్యదర్శులు పాషా,వెంకటరాములు,ఈసి నవాజుద్దిన్, టిఎలు మోహన్ తదితరులున్నారు.

## చినుకు పడితే చిత్తడే



మునిపల్లి మేజర్ న్యూస్ : వ్యవసాయ పంట పొలాలకు వెళ్లే రోడ్డు పై మట్టి పోసి బాగు చేశారు. వివరాల్లోకి వేల్లితే ఇలా ఉన్నాయి. రైతులు నిత్యం వ్యవసాయ పంట భూములకు వేల్లే రోడ్డు చినుకు పడితే చాలు బురద మయంతో చాల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తాజ మాజీ సర్పంచ్ గాడిఖాన విజయ్ భాస్కర్ రోడ్డు బాగు కోసం తన ఖర్చుతో మండల పరిధిలోని చిన్నచేల్మేడ గ్రామంలో వ్యవసాయ పంట రైతులకు రోడ్డుకు మట్టి పోయించి బాగుచేయించారు.

## కొప్పోల్లో శ్రావణమాసపు పూజలు



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : పవిత్ర శ్రావణ మొదటి సోమవారం పురస్కరించుకొని దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీకొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయంలో భక్తులు శ్రావణమాసపు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని కోనేటిలో భక్తులు పుణ్యస్నానాలా చరించి స్వయంభులింగంగా వెలసిన శివలింగానికి జలాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో వేకువ జామున నుంచే వేదబ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛరణలతో ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, ఆకులపూజలు అన్నపూజలు నిర్వహించారు. స్వామి వారికి నైవేద్యాలు సమర్పించి హారతులిచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయకమిటీ ఆధ్వర్యంలో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయగా ఎ భక్తులకు అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అజోల్ల తో అద్భుత ఫలితాలు



రామాయంపేట మేజర్ న్యూస్ : రైతులకు అతి తక్కువ ఖర్చుతో అతి సులువుగా రైతు స్ధాయిలో అభివృద్ధి చేయదగు జీవన ఎరువు. అజోల్ల ఇది నీటిమొక్క ఈ మొక్క వల్ల రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయి ఇది దీని సాగు విధానం మరియు వివిధ పంటల్లో జీవన ఎరువుగా వాడడానికి అతి తక్కువ ఖర్చుతో అందుబాటులో గల జీవన ఎరువు ఈ జీవన ఎరువు వాడకం పై రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగిందని ఇన్చార్జి వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజోల్ల జీవన ఎరువు ఇది నీటి మొక్క గాలిలోని నత్రజనిని మొక్కలలో నిక్షిప్తం చేసుకొని నేలకు నత్రజనిని అందించడం జరుగుతుంది. ఈ మొక్కలో యొక్క ఆకులో అన బేనా అనే నీలి ఆకుపచ్చ నాచు సహజీవనం చేయడం ద్వారా గాలిలోని నత్రజనిని మొక్కలో మరియు నేలలో స్థిరీకరించడం ద్వారా రైతులకు నత్రజని సంబంధ ఎరువులు ముఖ్యంగా యూరియా వాడకాన్ని 10 నుండి 15 కేజీల వరకు తగ్గించుకునే అవకాశం ఉంది మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడడం ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాటుగా చీడపీడల ప్రభావం ఎక్కువగా ఉంటుంది దీన్ని నివారించాలంటే ప్రత్యమ్నయంగా సహజ పద్ధతిలో నత్రజనిని నేలకు అందించే ఈ అజల్లో మొక్క ఎంతో ఉపయోగపడుతుంది కేవలం రైతులకు జీవన ఎరువుగా వినియోగించడమే కాకుండా పాడి రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది దీనిని దానగా పశువుల మేతలో జత చేసినట్లయితే రైతులకు పశువుల మేతపై పెట్టే ఖర్చును చాలా వరకు తగ్గించుకునే అవకాశం ఉంటుంది అదేవిధంగా పశువుల మేతలో ఈ అజోల్లా మొక్కను కలిపి వేయడం ద్వారా పాలలో వెన్న శాతం పెరిగి పాలకు ఎక్కువ ధర పొంది అధిక ఆదాయం పెరిగే అవకాశం ఉంది అదేవిధంగా కోళ్లకు గొర్రెలకు మేకలకు కూడా దీనిని దానగా వినియోగించుకోవచ్చు రైతులు ఈ అజోల్ల మొక్కను అతి సులువుగా అభివృద్ధి చెందించవచ్చు ముఖ్యంగా ఎకరాకు 1/2 కేజీ అజోల్ల మొక్కలను వరి పంటలో వేసినట్లయితే అతి సులువుగా వ్యాప్తి చెంది ఎకరాకు ఐదు నుంచి పది కేజీల నత్రజని ఎరువులను అందించే అవకాశం ఉంది కావున రైతులు వరి పంటలో ఈ అజోల్ల వాడకాన్ని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలి అజోల్ల పెంపకానికి ప్రభుత్వం నుండి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుంది. అజల్లాను పొలంలో కాకుండా కుండీలలో కూడా పెంచుకొని ప్రవర్తనం చేయవచ్చు ఈ కుండీల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుంది. మరిన్ని వివరాలకు ఉపాధి హామీ సిబ్బందిని సంప్రదించినట్టయితే రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో స్వర్ణకారులను సీఎంతో కల్పిస్తా

## : ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



కౌడిపల్లి మేజర్ న్యూస్: ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ అధినేత కొండోజు నరసింహ చారి ఆధ్వర్యంలో జూలై 31 వ తేదీ గురువారం రోజున హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్న సందర్భంగా సోమవారం రోజు నరసింహ చారి,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు. స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. స్వర్ణకారులకు వెండి బంగారం వ్యాపారస్తులకు ఇబ్బంది కరంగా ఉన్న 411 యాక్ట్ వలన చాలా సంవత్సరాలుగా పోలీసులతో స్వర్ణకారులు వెండి బంగారం వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలని వివరించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... స్వర్ణకారులను గత కొంతకాలంగా పోలీసులు అక్రమ దొంగ బంగారం కొన్నారు అంటూ స్వర్ణకారులను వేధిస్తున్న సందర్భాలు నా దృష్టికి గతంలో కూడా వచ్చాయన్నారు. దొంగ వద్ద బంగారం కొనని స్వర్ణకారులను పోలీసులు తీసుకెళ్లి స్వర్ణకారుల వద్ద బంగారం రికవరీ చేయడం సరికాదన్నారు. ఇట్టి విషయంపై త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని, కొండోజు నరసింహ చారి, ఆధ్వర్యంలో స్వర్ణకారులకు కల్పిస్తాను. అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజుతో తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు అరెస్ట్



సంగారెడ్డి క్రైమ్ మేజర్ న్యూస్ : పట్టణంలోని అయ్యప్ప కాలనీలో ఇటీవల చోటుచేసుకున్న చైన్ స్నాచింగ్ కేసును సంగారెడ్డి టౌన్ పోలీసులు ఛేధించారు. ఈ ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి మూడు తులాల బంగారు పుస్తెల తాడు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల కథనం మేరకు – తేది 22న సాయంత్రం 4.15 గంటల ప్రాంతంలో, ఇందూరి లక్ష్మి (భర్త: లేట్ నర్సింలు, డాకూర్ గ్రామం, ఆందోల్ మండలం) తన 6 ఏళ్ల మనవరాలు సహస్రను రిషి స్కూల్ నుండి తీసుకుని, కూతురు నివసిస్తున్న అయ్యప్పకాలనీ రోడ్ నెం.02కి వెళ్తుండగా, ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వెనక నుండి వచ్చి ఆమె మెడలో వేసుకున్న మూడు తులాల బంగారు తాడును గుంజుకుని పరారయ్యారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా యమహా మోటార్‌సైకిల్‌పై నిందితులు చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. తేదీ 28న మధ్యాహ్నం 12 గంటల సమయంలో %×దీ% సమీప జాతీయ రహదారి పైన వాహన తనిఖీ చేస్తుండగా, పోతిరెడ్డిపల్లి చౌరస్తా వైపు నుండి వస్తున్న నిందితులు పోలీసులను చూసి మళ్లీ వెనక్కి మళ్లడంతో, అనుమానంతో వారిని పట్టుకున్నారు.

విచారణలో వారు అన్నదమ్ములుగా గుర్తించబడ్డారు:

1. గోరం సునీల్,
2. గోరం అనిల్,

తండ్రి: ముకేష్ నాయక్, నివాసం: గౌతం నగర్, పటాన్‌చెరు – స్వగ్రామం: ఇటిక్యాల, రేగోడ్ మండలం. పోలీసులు వారి వద్ద నుంచి చోరీ చేసిన బంగారు తాడును స్వాధీనం చేసుకొని, నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు వివరాలు అందించినట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ యస్. రమేష్ తెలిపారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## : ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ -నూతన రేషన్ కార్డులు,కళ్యాణ లక్ష్మీ,సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బెజ్జంకి,మేజర్ న్యూస్: పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఓ పంక్షన్ హాల్ యందు ఏర్పాటుచేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హజరై మాట్లాడారు.పదేళ్లు పరిపాలన సాగించిన ప్రభుత్వం భారం పడుతుందనే భావనతో పేదలకు రేషన్ కార్డులందించలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని..పేదలకు సంక్షేమ పథకాలందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డులను అందజేస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల కోసమేనని.ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. అనంతరం అర్హులకు నూతన రేషన్ కార్డులు,సుమారు 41 మంది లబ్దిదారులకు లక్షల కల్యాణ లక్ష్మీ,సుమారు 41 మంది బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను తహసిల్దార్ చంద్రశేఖర్,ఎంపీడీఓ ప్రవీణ్,డీఎస్ఓ తనూజ, కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరూ రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని.కార్డుల జారీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అంతకుముందు మండలంలోని వీరాపూర్,దాచారం,రాంసాగర్ గ్రామాల్లో నూతన అంగన్వాడీ,నూతన



పంచాయతీ కార్యాలయం,మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వోన్నత పాఠశాలలో అదనపు తరగతి గది భవనాలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు.దాచారం గ్రామంలోని ప్రభుత్వోన్నత పాఠశాల వద్ద నిర్మించిన నూతన వంటగది,సీసీ రోడ్లను ప్రారంభించారు.ఏఎంసీ చైర్మన్ పులికృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్,నాయకులు బైర సంతోష్,మధు సూధన్ రెడ్డి,అయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు తదితరులు హాజరయ్యారు.

# సూర్య దినపత్రిక కథనానికి స్పందించిన

## మిషన్ భగీరథ అధికారులు..



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ కె తాండ లో గత మూడు రోజుల క్రితం తండాలో కుళాయిలో కుళు ్ళ నీరు వస్తున్నాయనే కథనాన్ని సూర్య దినపత్రికలో ప్రచురితం కాగా సోమవారం మిషన్ భగీరథ గ్రామపంచాయతీ అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీళ్లను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గ్రామ-స్తులు మిషన్ భగీరథ నీళ్లకు అలవాటు పడలేదని వాటర్ తాగితే ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఆరోపించడంతో మిషన్ భగీరథ అధికారులు తండాను సందర్శించి మిషన్ భగీరథ నీళ్లపై అవగాహన కల్పించి నీటి యొక్క ప్రాముఖ్యతను తెలిపి తండావాసులకు మిషన్ భగీరథ నీళ్లను అందించారు. దీంతో గ్రామస్తులు మిషన్ భగీరథ గ్రామపంచాయతీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు

## ప్రజావాణి కార్యక్రమం : తహసిల్దార్ అశోక్



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అశోక్ తెలిపారు. ఈవారం జరిగిన ప్రజావాణిలో 13 మంది అధికారులు పాల్గొన్నారు. మొత్తం 11 కొత్త దరఖాస్తులు స్వీకరించగా, గత వారంలో వచ్చిన 4 దరఖాస్తులతో కలిపి మొత్తం 15 పిటిషన్లు వచ్చాయని చెప్పారు. వాటిలో 12 సమస్యలను అధికారులు పరిష్కరించినట్లు తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు అధికారుల సమక్షంలో వినిపించాలని సూచించారు.

# బస్సు సౌకర్యం కల్పించాలంటు

## విద్యార్థుల ర్యాలీ ధర్నా, రాస్తా రోకో



కౌడిపల్లి మేజర్ న్యూస్: బస్సు సౌకర్యం కల్పించాలంటు కౌడిపల్లి మండల కేంద్రంలో వెల్మకన్న మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్ మరియు విద్యార్థుల ఆధ్వర్యంలో మండల కేంద్రం నుండి వెల్మకన్న, కొట్టాల, లింగంపల్లి, అంద్గులపల్లి రూట్లో మరియు కౌడిపల్లి నుండి ధర్మసాగర్, పామ్ పల్లి, కంచన్ పల్లి మరియు కౌడిపల్లి నుండి అంతారం గేట్, సలాబత్ పూర్ గేట్, సోమక్కపేట గేట్, శిలాంపల్లి వరకు అర్టిసి బస్ నడపాలని నిరసనగా సోమవారం ర్యాలీ మరియు రాస్తారోకో ధర్నా చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం అందులపల్లి నుండి కౌడిపల్లి వరకు స్కూల్ మరియు కాలేజ్ సమయాల్లో అర్టిసి బస్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చెయ్యగా అర్టీసి సిబ్బంది కనీసం 50 మంది విద్యార్థుల బస్ పాస్ లు ఉంటే బస్ వేస్తామని చెప్పడం తో సొంతంగా 50మంది విద్యార్థినీ విద్యార్థుల బస్ పాస్ ల డబ్బులను చెల్లించి బస్ వేయించామని రాజేందర్ అన్నారు. కౌడిపల్లి మండలంలోని మారుమూల గ్రామాలనుండి హై స్కూల్ మరియు కాలేజ్ కి వెళ్లాలంటే బస్ సౌకర్యం లేక ఉన్నత చదువులు చదువుకోలేక బాల్యంలోనే బాల్య వివాహాలు చేసే పరిస్థితి నేడు గ్రామాలల్లో నెలకొందని రాజేందర్ అవేదన వ్యక్తం చేసారు. రాస్తారోకో కారణంగా వాహనాలకు అంతరాయం కలగడంతో రాస్తారోకో చేస్తున్న వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ ను మరియు విద్యార్థులను స్థానిక పోలీసు స్టేషన్ %బా×% రంజిత్ రెడ్డి సిబ్బంది కల్పించుకుని డిపో మేనేజర్ సురేఖ, మరియు రీజనల్ మేనేజర్ విజయ్ భాస్కర్ తో మాట్లాడి హామీ ఇప్పియ్యడంతో రాస్తారోకో ధర్నా విరమింప చేసారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

## : ప్రజావాణికి 54 దరఖాస్తులు ... జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు ,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డి ఆర్ ఓ పద్మజరాణి లకు ఫిర్యాదులను సమర్పించారు. కాగా రెవిన్యూ -15, పౌరసరఫరాలశాఖ 09, పంచాయత్ రాజ్ 09,డి ఆర్ డి ఓ 09, వివిధ శాఖలకు సంబంధించి 12, మొత్తంగా 54 ఫిర్యాదులు అందాయి. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పద్మజరాణి , జడ్పిసిఈఓ జానకిరెడ్డి ,వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక... గ్రీవెన్స్

## ✦ 120 దరఖాస్తులు స్వీకరణ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్య ల పైన జిల్లా కలెక్టర్ కు వినతులను సమర్పించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రీవెన్స్ దరఖాస్తు లను పరిష్కరించడం లో వివిధ శాఖల అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలన్నారు.గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ... సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు.ప్రతీ వారం వచ్చే





వినతులను .ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమం లో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు.క్షేత్ర స్థాయిలో అర్జిదారుల సమస్య లు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.ఈ నాటి ప్రజావాణి కార్యక్రమానికి120 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందనిభూ సమస్యలు - 50, పెన్షన్ - 15,ఇందిరమ్మ ఇండ్లు - 18ఇతర సమస్యలు - 37,దరఖాస్తులు ఉన్నాయి.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్డిఓ భుజంగరావు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ✦ ఇంటింటికి ఆరోగ్య సర్వే వేగవంతం చేయాలి ✦ ప్రతి శుక్రవారం ఫ్రైడే- డ్రై డే పక్కాగా నిర్వహించాలి ✦ ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పురోగతి సాధించాలి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...టేక్మాల్ మండలం ఎలకుర్తి ,ధనురా గ్రామాల విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు, గ్రామంలో ఫ్రైడే - డ్రై డే కార్యక్రమం నిర్వహణ తనిఖీ ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగాటేక్మాల్ మండలం ఎలకుర్తి ,ధనురా గ్రామలలో పర్యటిస్తూ గ్రామ పరిసరాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గత సంవత్సరం డెంగీ, మలేరియా కేసులు ఎక్కడ ఎక్కువ నమోదయ్యాయో ఆ ఏరియాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలన్నీ నిర్మూలనకు ఫాకింగ్ చేపట్టాలన్నారు.ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. అన్ని ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల మందుల నిల్వలు అందుబాటులో ఉంచాలని, ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని, ఇంటింటికి ఆరోగ్య సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవారి సంక్షేమం కోసం రూపొందించిన పథకం అన్నారు. నిరుపేదలకు సొంతింటి కల సహకారం చేయాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని క్షేత్రస్థాయిలోత్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవాలని బిల్లుల ప్రభుత్వం వెంటనే మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సిగాచీ పరిశ్రమ ప్రమాదం

### "మా వాళ్లు ఏమయ్యారో తెలీదంటే గుండె నొప్పుతో బతుకుతున్నాం"



సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఒక నెల గడిసినా... కన్నీటి చుక్కలు మిగిలింది. సంగారెడ్డి జిల్లాలో నెల రోజుల క్రితం జరిగిన సిగాచీ పరిశ్రమ ప్రమాదం బాధిత కుటుంబాలను మరచిపోయేలా చేసింది. ప్రమాదం జరిగిన రోజున వర్క్‌కు వెళ్లిన తమ కుటుంబ సభ్యులు తిరిగిరాలేదు. వారి మృతదేహాలే కనిపించకపోవడం ఒక పక్కైతే, కనీసం అధికారికంగా "మిస్సింగ్" అయినట్లు ధృవీకరించే సర్టిఫికెట్ ఇవ్వకపోవడం మరొక బాధగా మిగిలింది.

**"చివరి సారి ఫోన్ చేసాకే వాళ్లకు ఏం అయ్యిందో తెలీదు..."**

ప్రమాదం రోజు ఉదయం భర్తతో చివరిసారి ఫోన్‌లో మాట్లాడిన అనిత (బాధితుడి భార్య) కన్నీటి మధ్య తన ఆవేదనను ఇలా వ్యక్తం చేశారు:
"చెప్పిన పని చేసి వస్తానన్నాడు... కానీ ఆ రోజు నుంచీ ఫోన్ స్విచ్ ఆఫ్. కంపెనీ వద్దకి వెళ్ళాం. ఎవరూ సరైన సమాచారం ఇవ్వలేదు. మృతదేహం అయినా కనపడలేదు. బతికున్నాడో చనిపోయాడో తెలీదు. ఈ అస్పష్టతే మమ్మల్ని రోజూ చంపుతోంది."

**అధికారులు అసహకారమే!**

తమ కుటుంబ సభ్యుడు కనిపించడం లేదని మున్సిపల్ అధికారులను సంప్రదించినా, వారు 'మిస్సింగ్' ధృవీకరణ పత్రం ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని బాధితులు చెబుతున్నారు. "ఆ సర్టిఫికెట్ లేకపోతే ఎలాంటి ప్రభుత్వ సాయం రాదు. రేషన్ కట్ అవుతుంది. పిల్లల స్కూల్ అడ్మిషన్లు కూడా నిలిచిపోతున్నాయి," అంటున్నారు మరో బాధితురాలు శాంతమ్మ.

**సాయం... ఎవరి దగ్గర కోరాలో తెలియని స్థితి**

పోలీసులు, మున్సిపల్ అధికారులు, పరిశ్రమ యాజమాన్యం... ఎవరూ పూర్తి స్పష్టత ఇవ్వట్లేదని బాధితులు వాపోతున్నారు.
"ఒకవేళ వాళ్లు చనిపోయారన్నా, ధ్రువీకరించాలి కదా. కనీసం అంత్యక్రియలు కూడా జరగలేకపోయాం. ఆత్మకీ శాంతి లేదు, మాకు ప్రశాంతత లేదు," అంటున్నారు ఒక బాధిత తల్లి.

**ప్రభుత్వం స్పందించాలంటూ విజ్ఞప్తి**

బాధిత కుటుంబాలు ప్రభుత్వాన్ని కోరుతున్నది ఒక్కటే - కనీసం తమ కుటుంబ సభ్యుల గతి ఏమైందో తెలుపాలని, వారిని "మిస్సింగ్"గా గుర్తిస్తూ ధృవీకరణ ఇవ్వాలని. ఇది వారికి న్యాయమైన హక్కు మాత్రమే కాదు, మానవీయ హక్కు కూడ అని తెలుసుకోవాలి.

# రేషన్ కార్డులు పంపిణీ



జహీరాబాద్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలకు కల్పిస్తున్న కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కోహిర్ మండల పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో ఆత్మ కమిటీ చైర్మన్ పి. రామలింగారెడ్డి, మాజీ జడ్పీటీసీ రాందాస్, రేషన్ డిలర్ సంఘం అధ్యక్షుడు అశోక్ లు కలిసి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పక్ష పాతమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్షమని అన్నారు. ధరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారులకు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అలిమోద్దిన్, మాజీ ఉప సర్పంచ్ ఇమ్రాన్ అలి, పిఏసిఎస్ చైర్మన్ రియాజోద్దిన్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, దస్తయ్య, యాపాల్గొన్నారు. షౌఖత్, జావేద్, సురేష్, సంజీవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.


# అనుమతుల్లేకుండా ప్రహరీ గోడలు

## - అధికారులు నోటీసులకే పరిమితం

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలం : జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో గల కొండాపూర్ మండలంలో అనుమతులు లేకుండానే పెద్ద ఎత్తున గేటెడ్ కమ్యూనిటీ వెంచర్లు విస్తరిస్తున్నాయి. గంగారం, మునిదేవునిపల్లి, మాచేపల్లి, మన్సాన్పల్లి, మహ్మదాపూర్ శివారుల్లో సుమారు వెయ్యి ఎకరాల భూముల్లో గేట్లు వేసి, చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించి, చట్ట బద్ధమైన రహదారులు లేకుండా రైతులను తమ పొలాలకు వెళ్లనివ్వడం లేదు.

**- వెంచర్లు - వ్యాపారం బాగా, వ్యవస్థలు బలహీనంగా!**
**- 33 ఫీట్ల రోడ్లకు బదులు 30 ఫీట్ల రహదారులు**
**- ప్రభుత్వ భూముల మట్టిని తవ్వి వెంచర్ అభివృద్ధి**
**- పంచాయతీ శాఖ మెమోలు - చర్యలు శూన్యం**
**- పేపర్లో కథనాలు రాసినా, అధికారులు 'నోటీసులు'తోనే తృప్తి**










**అధికారుల పనితీరుకు నిదర్శనం**

2025 జనవరి 28న మునిదేవునిపల్లి శివారులో శ్రీ రఘునాథ డెవలపర్స్ నిర్మించిన ప్రహరీ గోడను జిల్లా అధికారులు కూల్చారు. కానీ... కొన్ని రోజులకే మళ్లీ నిర్మాణాలు యధావిధిగా కొనసాగుతున్నాయి. స్వాతి ప్రమోటర్స్, లైఫ్ స్టైల్ ప్రాజెక్ట్స్, చైతన్య వెంచర్, ఎలిమెంట్ సహస్రనాగి వెంచర్‌లలో కూడా కనిపిస్తోంద.

**రైతుల డిమాండ్: వెంటనే చర్యలు తీసుకోండి**

"చుట్టూ గోడలు వేసుకుని గేట్లు పెట్టుకొని రహదారులు తివెయ్యకుండా తాళం వేసేస్తున్నారు. అధికారులకు ఎందుకు కనిపించదంటే అర్థం కాదు. ఎంతసేపూ నోటీసులు ఇస్తున్నాం అని చెప్పడమేంటీ? " రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి**

జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ వెంచర్లపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీలు నిర్వహించిన మండల ఏవో సారిక

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో ఎరువుల దుకాణాలను సోమవారం నాడు మండల వ్యవసాయ అధికారిని సారిక మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. సంబంధిత డీలర్లకు స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్లు మరియు లైసెన్సు ఎక్స్పైరీకి సంబంధించి తగు సూచనలు చేయడం జరిగింది. అదేవిధంగా రాయికోడ్ మండల పరిధిలోని నల్లంపల్లి గ్రామంలో పత్తి మరియు ఇతర పంటల క్షేత్రాల సందర్శన చేయడం జరిగింది క్షేత్ర సందర్శనలో భాగంగా రైతులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం నిన్నటి వరకు కురిసిన వర్షాలకు





పత్తి చేలల్లో నీరు ఎక్కువగా నిల్వ ఉండటం కారణంగా ఎరువులను పై పాటుగా వేయటం కంటే స్ప్రే రూపంలో పిచికారి చేయడం ద్వారా ఎరువును పంటకు వేయగలరు, ఎందుకనగా అధిక వర్షాల వలన నేలలో నీటి సాంద్రత ఎక్కువగా ఉండటం మూలాన మొక్క ఎరువులను గ్రహించుకోలేదు కావున పై పాటగా పిచికారీ చేయడం వలన ఎరువులను గ్రహించుకునే సామర్థ్యం పెరుగుతుంది. 19:19:19 ను ఎకరాకు కేజీ చొప్పున పై పాటుగా పిచికారి చేసుకోవాలని వారు సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో మండల ఏవో సారిక రెడ్డి మరియు ఏఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట పాఠశాలలో సైబర్ సెక్యూరిటీ మరియు ఆంటి డ్రగ్స్ పైన అవగాహన



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండలం కల్వకుంట ఉన్నత పాఠశాలలో నిజాంపేట ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ మరియు డ్రగ్స్ పైన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ.... విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి అని డ్రగ్స్ పైన అవగాహన కలిగి ఉండాలని కొత్త వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలి అని ఎలాంటి సమస్యలు సందేహాలు ఉన్న 112 నెంబర్ కు డయల్ చేసినచో కావలసిన సహాయం అందుతుంది అని తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలు ఏదైనా సమస్యతో బాధపడుతున్నట్లయితే ముందుగా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు లేదా స్నేహితులకు చెప్పి పరిష్కరించుకోవాలి అని అలా సమస్య పరిష్కారం కాని సమక్షంలో 112 కు డయల్ చేసి సహాయం పొందొచ్చు అని సూచించారు. పాఠశాల హెచ్ఎం మాధురి దేవి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ సోషల్ మీడియా, చుట్టు జరుగుతున్న విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలి అని జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. ఈ సమావేశంలో ప్రాథమిక పాఠశాల హెచ్ ఎమ్ మాధురి దేవి,ఉపాధ్యాయులు రవీందర్ ,ప్రవీణ్ , ఐలయ్య,మురళీ ,రమేష్ మరియు వినోద ,పోలీస్ సిబ్బంది ఎ ఎస్ ఐ జైపాల్ రెడ్డి,కానిస్టేబుళ్లు విజయ్, అశోక్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పరామర్శ



మండలంలోని మూసాపేట గ్రామానికి చెందిన గోండ్ల సాయిలు ఆకస్మాతుగా హార్ట్ అటాక్ తో మరణించడం తో భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతుబంధు సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు పట్లోళ్ల వెంకట్ రెడ్డి , సారా అశోక్, దాబా సాయిలు, గూల్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఒపిడి గదులు ప్రారంభం






మునిపల్లి మేజర్ న్యూస్ : కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలోని 65 నెంబర్ జాతీయ రహదారి మహారాష్ట్ర/కర్ణాటక సరిహద్దు నుండి సంగారెడ్డి వరకూ డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ రాయితీదారుగా ఉంది. ఇది సేకురా హైవేస్ లిమిటెడ్ యొక్క గ్రూప్ కంపెనీ. ఈ గ్రూప్ తన సిఎస్ఆర్ చొరవల ద్వారా సానుకూల సామాజిక ప్రభావాన్ని చూపడానికి కట్టుబడి ఉంది. సోమవారం ఉదయం మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొత్తగా నిర్మించిన వెయిటింగ్ హాల్‌ను డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ వినీష్ కుమార్ రీజినల్ హెడ్, ప్రాజెక్ట్ హెడ్ రాజేష్ విచారే, డాక్టర్ సంధ్యా రాణి (మునిపల్లి మెడికల్ ఆఫీసర్), ఓపిడి నూతన గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రీజినల్ హెడ్ వినీష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఓపిడి వెయిటింగ్ హాల్ రోగి సంరక్షణ మొత్తం ఆసుపత్రి అనుభవాన్ని మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండే, గౌరవప్రదమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. కొత్తగా ప్రారంభించబడిన వెయిటింగ్ హాల్, ప్రతికూల వాతావరణంలో సంప్రదింపులు, వైద్య సేవల కోసం ఎదురుచూసే వారికి మరింత సౌకర్యవంతమైన, విశాలమైన, రోగులకు అనుకూలమైన వాతావరణాన్ని అందించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది, మునిపల్లి మెడికల్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వికలాంగుల సభకు తరలిన నిజాంపేట వాసులు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల కేంద్రం నుండి సోమవారం మెదక్ లో జరిగే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సన్నాహాక సదస్సుకు తరలి వెళ్లామని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అమర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ దారుల సన్నాహక సదస్సుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కొరకు అలాగే సభను విజయవంతం చేసేందుకు మండలం నుండి వికలాంగులు పెద్ద ఎత్తున తరలి వెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల అధ్యక్షులు కోమ్మట రామస్వామి,ఎల్లం,సరవ్వ,తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎస్ఐ కి సన్మానించిన

## మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ మక్సూద్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలానికి నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై చైతన్య కిరణ్ గారికి గ్రామంలోని మాటూర్ గ్రామ మండల రాయికోడ్ జిల్లా సంగారెడ్డి రాయికోడ్ మండలం కు నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ చైతన్య కిరణ్ గారికి తన పట్టువదలని విక్రమర్కునిలా ఎన్నో ఒడి దుడుకులను ఎదుర్కొని పట్టు వదలకుండా ఎస్సైగా జాబ్ సాధించి మొట్టమొదటగా రాయికోడ్ మండలానికి ఎస్ఐగా నూతన ఎస్సైగా వచ్చినందుకు లా అండ్ ఆర్డర్ ని తూచా తప్పకుండా పాటించే గొప్ప వ్యక్తి రావడ రాయికోడ్ మండల ప్రజల అదృష్టమని మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్సూద్ కిందికేరి మొగులన్న యస్ ఐ గారికి ఘనంగా శాలువాతో సన్మానించ సీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే మండలంలో ఉన్న పార్టీలకతీతంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు ఎంతటి వారైనా రాజకీయ నాయకులకు తలోగ్గకుండా పేద ధనిక చూడకుండా సమన్యాయం చెయాలనీ నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మోముల చైతన్య కిరణ్



వేడుకున్నారు మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ మక్సూద్ యూత్ యువ నాయకుడు కిందికేరి మొగులన్న కలిసి మరియు తదితరులు పాల్గొన్ని సన్మానించారు.

# ఆత్మ కమిటీ చైర్మన్ గా రామలింగారెడ్డి ప్రమాణ స్వీకారం

జహీరాబాద్ మేజర్ న్యూస్ : వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ )కమిటీ చైర్మెన్ గా రామలింగారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. జహీరాబాద్ పట్టణంలోని పి.వి.ఆర్ గార్డెన్ లో జరిగిన కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ లింగారెడ్డి నూతన ఆత్మ కమిటీ చైర్మన్ గా ఎన్నికయ్యారు. అనంతరం ఆయనకు మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు, కాంగ్రెస్ నాయకులు ఖాజా, పంతుల్ అశోక్, గౌసోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# లద్నూర్ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని లద్నూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన కీర్తిశేషులు దాసరి లక్ష్మారెడ్డి తన సతీమణి కీర్తిశేషురాలు దాసరి కృష్ణమ్మల జ్ఞాపకార్ధంగా వారి కుమారులు దాసరి మురళీధర్ రెడ్డి పాఠశాలలో చదివే విద్యార్థులకు 500 నోటు పుస్తకాలను సోమవారం పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాల తన నాన్న పని చేసిన పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని పాఠశాల విద్యార్థుల అభివృద్ధి కోసం మరింత సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ లక్ష్మీనరసయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం, మురళీధర్ రెడ్డి బంధువులు దాసరి కృష్ణారెడ్డి, దాసరి పద్మా రెడ్డి, దాసరి అరవింద్, దాసరి అనుప్ రెడ్డి, దాసరి భూపాల్ రెడ్డి, దాసరి వేణుగోపాల్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ బాలరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రావణ మాసంలో హనుమాన్ మందిరంలో భజన కార్యక్రమం...

## - ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : శ్రావణమాసం సందర్భంగా సదాశివపేట పట్టణం లోని లోపలి కోట హనుమాన్ మందిరంలో 41 రోజులపాటు భజన మండలిచే ప్రతిరోజు రాత్రి భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హనుమాన్ మందిరం ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ తెలిపారు. శ్రావణమాసం అనేది శివునికి ఈ మాసం ప్రత్యేకమైనదని ఆ పరమశివునికి పూజలతో కొలిస్తే కోరిన కోరికలు తీర్చడంతోపాటు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉంటారని కాబట్టి శివుని ప్రజలు నమ్మకంగా ఈ మాసం పూజిస్తారు అన్నారు. ఈ భజన మండలి లో శ్రీనివాస్ పంతులు, శ్రీరామ్ శ్రీనివాస్, రాచన్న చారి, గాజుల అశోక్, జైరామ్ మనోహర్, మునిపల్లి రామకృష్ణ, పోల మనోహర్, గుజ్జరి శంకర్, ఆధ్వర్యంలో ప్రతిరోజు భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.



# నేడు లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ

జిన్నారం మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జారీ చేస్తున్న రేషన్ కార్డులకు సంబంధించి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిన్నారం తహసిల్దార్ దేవదాస్ తెలిపారు.

జిన్నారం మండల లబ్ధిదారులకు నేడు పటాన్చెరువు పట్టణంలోని ఎంపీడీవో ఆఫీసులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు జిన్నారం తాసిల్దార్ దేవదాస్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# 108 దంపతులచే మహా శివునికి

## సామూహికంగా మహా రుద్రాభిషేకం



సదాశివపేట మేజర్ న్యూస్ : శ్రావణమాసం సందర్భంగా సోమవారం హనుమాన్ నగర్ కాలనీలోని వీరాంజనేయ స్వామి మందిరంలో శ్రావణ మాసం మొదటి సోమవారం సందర్భంగా ఆ దేవాది దేవుడైన మహా శివునికి ప్రీతికరమైన మాసము శ్రావణ మాసము. ఈ సందర్భంగా శ్రావణ మాసం పురస్కరించుకొని శ్రావణమాస ఆరంభ దశ కాబట్టి 108 దంపతులచే సామూహికంగా మహా రుద్రాభిషేకం బిల్వార్చన పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కాలనీవాసులే కాకుండా సదాశివపేటలోని ప్రజలందరూ పూజా కార్యక్రమాలకు భక్తులు అధికంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది.

# నూతన ఎస్సైగా చైతన్య కిరణ్ బాధ్యతలు చేపట్టిన

## జిల్లా దళిత జర్నలిస్టుల ప్రధాన కార్యదర్శి

## బాబురావు కలిసి సన్మానించారు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల నూతన ఎస్సైగా చైతన్య కిరణ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి బాబురావు ,కలిసి ఎస్సైకి సన్మానించడం జరిగింది.

# ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ

## : కౌన్సిలర్ రవి



సదాశివపేట్ మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయినట్లు తాజా మాజీ కౌన్సిలర్ రవి పేర్కొన్నారు. సోమవారం సదసివపేట్ లోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో లబ్ధిదారులతో కలిసి ఇందిరామ్మ గృహాలకు భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యంగా సొంత ఇంటి కల నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు రుణపడి ఉండాలని, ఆరు నెలల్లో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి పండగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ రవి, ఇతర నాయకులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన

- కలెక్టరేట్ ప్రజావాణి హాలులో మొదటిగా సమాచార హక్కు చట్టంపై పి ఐ ఓ లతో సమావేశం
- మధ్యాహ్నం నుండి సమాచార హక్కు చట్టం కేసుల వివరాలు అప్పీలు ఫిర్యాదుల వివరాలు చర్చ

**: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : నేడు రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ మరియు రాష్ట్ర సమాచార కమిషనర్లు, తెలంగాణ సమాచార కమిషన్, హైదరాబాద్ నుండి మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పర్యటన వివరాల గురించి కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటనపై కలెక్టర్ మాట్లాడుతూ 29-07-2025 మంగళవారం రోజుసమాచార హక్కు చట్టం, 2005 కింద)కలెక్టరేట్లో సమావేశం నిర్వహించడానికి మెదక్ జిల్లా పర్యటనకుడాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, ఐఎఫ్ఎస్ (రిటైర్డ్) - రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ ,పి.వి. శ్రీనివాసరావు - రాష్ట్ర సమాచార కమిషనర్,. శ్రీమతి మొహ్సినా పర్వీన్ రాష్ట్ర సమాచార కమిషనర్, దేశాల భూపాల్ రాష్ట్ర సమాచార కమిషనర్, బోరెడ్డి అయోధ్య రెడ్డి రాష్ట్ర సమాచార కమిషనర్,. వైష్ణవి మేర్ల రాష్ట్ర సమాచార కమిషనర్ ఉదయం 09.30 హైదరాబాదు నుండి రోడ్డు మార్గం ద్వారా మెదక్ జిల్లా కలెక్టరేట్ కు ఉదయం 11.00 గం. చేరుకుంటారని తెలిపారు.ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు జిల్లాలోని PIO లతో సమావేశం. ఆర్టిఐ పై ప్రజెంటేషన్, కేస్ స్టడీస్ గురించి చర్చిస్తారు.మధ్యాహ్నం 2.30 నుండి 4.30 వరకు జిల్లాలోని సంబంధిత కమిషనర్ల పరిధిలోని పి.ఐ.ఓ.లతో (కలెక్టరేట్) వివిధ హాళ్లలో అప్పీళ్లు / ఫిర్యాదులపై విచారణలు నిర్వహించడం. జరుగుతుందన్నారు.

# అక్రమ ప్రహరీ గోడపై గ్రామస్తుల ఘోష

## : "గోడను వెంటనే తొలగించండి!"

**- ఈదులనాగులపల్లిలో హైటెన్షన్**

**: ఆర్డీఓ, ఎమ్మార్వో, మున్సిపల్ అధికారుల మౌనం పట్ల తీవ్ర ఆగ్రహం - హైకోర్టు నోటీసులతో కలకలం**



సంగారెడ్డి / రామచంద్రపురం మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా, రామచంద్రపురం మండలం, తెల్లాపూర్ మున్సిపాలిటీ లోని ఈదులనాగులపల్లి గ్రామం ఇక్కడ 100 ఫీట్ల రేడియల్ రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా నిర్మించబడుతున్న ప్రహరీ గోడ గ్రామంలో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీస్తోంది. అపర్ణ కన్స్ట్రక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ గోడ, గ్రామ-స్తులు రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిని పూర్తిగా మూసివేస్తుండటంతో ప్రజలు ఆగ్రహంతో రోడ్డెక్కారు."ఇది కేవలం గోడ కాదు - ఇది మా జీవితాలపై వేసిన గడ్డకట్టే అడ్డంకి," అని చెబుతున్నారు స్థానిక ముదిరాజ్ కులస్తులు, రైతులు, మత్స్యకారులు. ఎంతోకాలంగా వినతులు చేసినా అధికారులు స్పందించకపోవడం పట్ల తీవ్ర నిరాశ వ్యక్తమవుతోంది.



**అధికారులపై అవినీతి ఆరోపణలు**

ఆర్డిఓ, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులకు వందలాది కంప్లైంట్లు చేసినా ఒక్క ప్రకటన కూడా వెలువడలేదని ప్రజలు వాపోతున్నారు.

**హైకోర్టు రంగంలోకి - అధికారులకు నోటీసులు**


ఈ వ్యవహారంపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేస్తూ, అక్రమ గోడ నిర్మాణాన్ని ఎందుకు అడ్డుకోలేదనే అంశంపై వివరణ కోరింది.

**"ప్రభుత్వం వెంటనే స్పందించాలి" - గ్రామ పెద్దల డిమాండ్**

ఈ డిమాండ్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు మాజీ సర్పంచ్ లింగం లక్ష్మణ్, ముదిరాజ్ మధు, పంతులు పట్నం భాస్కర్, విఠల్ గౌడ్, అమర్ రాజు తదితరులు గ్రామస్తులతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ దిశగా వెళ్లే మార్గాన్ని మూసివేస్తే ప్రజల రోజువారీ జీవితం స్తంభించిపోతుందని వారందరు హెచ్చరిస్తున్నారు.

**రైల్వే స్టేషన్ కనిపించకుండా గోడ ఎందుకు?**

"ప్రజలకు కనీస వాహనదారులే కాదు, కాలినడకన వెళ్లేవారికీ ఇప్పుడు దారి లేదు. పక్కా సురక్షిత పథకాలు లేకుండానే ఈ గోడ ఎలా కడుతున్నారు? ఇది సంపూర్ణంగా నియమాలు ఉల్లంఘించడం కాదు మరేమిటి?" అని ప్రశ్నిస్తున్నారు గ్రామ యువత. అత్యవసర చర్యలకై హైఅలర్ట్ కావాలంటూ డిమాండ్ గ్రామస్తుల డిమాండ్ స్పష్టంగా ఉంది - "అక్రమ గోడ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలి. ఇప్పటికే కష్టాల్లో ఉన్న ప్రజలపై ఇంకాస్త ఒత్తిడి తేవడం తగదు."



[ 3168 ]

(SHOW CAUSE NOTICE BEFORE ADMISSION)
HIGH COURT FOR THE STATE OF TELANGANA, AT HYDERABAD

FRIDAY ,THE EIGHTEENTH DAY OF JULY TWO THOUSAND AND TWENTY FIVE

:PRESENT:
THE HONOURABLE SRI JUSTICE K.LAKSHMAN

WRIT PETITION NO: 20953 OF 2025

Between:

1. Mukkera Lingamaiah, S/o. Mukkera Mallaiah.
2. Gudala Krishna, S/o. Gudala Narayana.
3. Patnam Laxmaiah, S/o. Patnam Pandu.
4. Shamshabad Ravinder, S/o. Shamshabad Venkataiah.
5. Samsabad Raju, S/o. Samsabad Bal Raj.
6. Shamsabad Mallesh, S/o. Shamshabad Gadaiah.
7. Patnam Bhasker, S/o. Patnam Anjaiah.

...Petitioners

AND

1. The State of Telangana, Rep. by its Principal Secretary, Revenue Department, Secretariat buildings, Hyderabad.
2. The District Collector, Sanga Reddy, Sanga Reddy District
3. The District Collector, Ranga Reddy, Ranga Reddy District
4. The Revenue Divisional Officer, Rajendranagar Revenue Division, Rajendranagar, Ranga Reddy District.
5. The Revenue Divisional Officer, Sanga Reddy, Sanga Reddy District
6. The Tahsildar, Ramachandrapuram Mandal, Ramachandrapuram, Sanga Reddy District
7. The Tahsidlar, Shankarpalli Mandal, Shankarpalli, Ranga Reddy District.
8. The Thellapur Municipality, Rep by its Commissioner, Thellapur, Ramachandrapuram, Sanga Reddy District
9. The South Central Railway, Represented by General Manager, Rail Nilayam, Secunderabad.
10. The Divisional Engineer, The Roads and Buildings, Sanga Reddy, Sanga Reddy District.
11. Divisional Engineer, Roads and Buildings Ranga Reddy, Ranga Reddy District.

# సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులు వేగంగా పూర్తి చేయాలి

**: పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....హత్నూర కేజీబీవీ పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.

సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, హత్నూర కేజీబీవీ పాఠశాలలో రాత్రి నిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు పాఠశాలలో అన్ని తరగతులు డిజిటల్ విధానంలో ప్రణాళిక ప్రకారం బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు భవిష్యత్తులో విద్యార్థులు కాంపిటేటివ్ పరీక్షలు ఐఐటి నీటి ఎంసెట్ ఇలాంటి పరీక్షలకు సిద్ధపడేలా ప్రోత్సహించాలన్నారు.కేజీబీవీ విద్యార్థులకు కంప్యూటర్ కు సంబంధించిన ఎమ్మెస్ వర్డ్ ఎక్సెల్ లను నేర్పించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు.కలెక్టర్ విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను , డైనింగ్ హాల్ను కిచెన్ షెడ్డును , స్టోర్ రూమ్ ను డిజిటల్ తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. స్టడీ అవర్లో విద్యార్థులతో మాట్లాడారు . వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు మౌలిక వసతుల మెరుగు కోసం సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా పాఠశాలలో మౌలిక వసతుల మెరుగు కోసం రూ 19.5లక్షల నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం రుచికరమైన భోజనం ప్రతిరోజు అందించాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో విద్యార్థులు అనారోగ్యాల బారిన పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. పాఠశాల పరిసరాల లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని విద్యార్థులకు నాణ్యమైన విద్య తోపాటు, రుచికరమైన భోజనం అందించాలని ఇప్పటినుండి విద్యార్థులకు భవిష్యత్తుపై భవిష్యత్తులో చదివే వివిధ కోర్సులపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఇతర అధికారులు ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య, జడ్పీ డిప్యూటీ సీఈవో స్వప్న, తాసిల్దార్ షేక్ పర్వీన్, ఎంపీడీవో తదితర అధికారులు కేజీబీ పాఠశాలలో రాత్రి విద్యార్థులతో కలిసి నిద్రించారు.

**ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై కలెక్టర్ సమీక్ష:**

హత్నూర మండల పర్యటనలో భాగంగా కలెక్టర్ పి. ప్రావిణ్య మొదటగా ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఎంపీడీవో, తాసిల్దార్ షేక్ పర్వీన్, జెడ్పి డిప్యూటీ సీఈవో స్వప్న లతో మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష జరిపారు. మండలానికి 596 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఇప్పటివరకు 582 మందికి ప్రోసిడింగ్స్ అందజేసినట్లు అధికారులు కలెక్టర్ తెలిపారు. వీటిలో 232 ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులలో అర్హులైన వారికి స్త్రీ నిధి, ఎస్ హెచ్ జి గ్రూప్ లోన్లు విరివిగా అందించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులలో బిస్మిట్ స్థాయికి రాగానే లబ్ధిదారులకు మొదటి బిల్లు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు సూచించారు. మంజూరైన లబ్ధిదారులందరూ ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు మండలంలోని ఆదర్శ పాఠశాలలో అవసరం ఉన్నచోట మౌలిక వసతులను ఉపాధి హామీ పథకం ద్వారా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించిన దరఖాస్తులు వివరాలను తాసిల్దార్ని అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించిన వివరాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని తహసిల్దార్ కు సూచించారుఈ కార్యక్రమంలో డిఇఓ వెంకటేశ్వర్లు, టీజీ ఈడబ్ల్యుఐడీసీ , శ్రీనివాస్ రెడ్డి , డిఈ రాజు, కెజిబివి ప్రత్యేక అధికారి విజయలక్ష్మి,, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.